క్లుప్తంగా

నగరేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాల ప్రారంభం



కల్యాణ మహోత్సవాల ప్రారంభ పూజ చేస్తున్న అర్చకులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : స్థానిక అగ్రహారం లోని శ్రీ గంగ, వింధ్యవాసినీ సమేత శ్రీ నగరే శ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి కల్యాణ మహోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామి వారికి నిత్యార్చన, విశేష అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఉదయం 8 గంటలకు స్వామి వారిని పెండ్లి కుమారునిగా అలంకరించారు. సాయంత్రం గణపతి పూజ, ధ్వజారోహణ పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి గుబ్బల రామ పెద్దింట్లరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : నగరంలోని వివిధ విద్యుత్ సబ్ స్టేషన్లలో వార్షిక మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు నేపథ్యంలో శని, ఆది వారాల్లో నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈపీడీసీఎల్ ఏలూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జేపీబీ నటరాజన్ తెలిపారు. శని వారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ శ్రీరామ్ నగర్, కట్టా సుబ్బారావు తోట, ఆదివారం ఉదయం 7 నుంచి 9.30 గంటల వరకు ఏలూరు టౌన్, ఏలూరు రూరల్, వట్లూరు, శాంతినగర్, శనివారపుపేట, పూల పల్లి, కలెక్టర్ బంగ్లా, అశోక్‌నగర్, రామచంద్ర రావు పేట, సంతోష్ నగర్, కోటదిబ్బ, వన్‌టౌన్, టూటౌన్, త్రీ టౌన్, వెంకన్న చెరువు, కలపర్రు, పెదపాడు మండలం కొత్తూరు జూట్ మిల్లు, తంగెళ్లమూడి, జానంపేట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

నేడు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ఎన్నికల ప్రచారం

పెదపాడు: దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పెదపాడు మండలంలో శని వారం ఎన్నికల ప్రచారం నిర్వహించను న్నారని ఆయన కార్యాలయం వెల్లడించింది. ఉదయం 7 గంటలకు కొత్తూరులో ప్రచారం ప్రారంభమవుతుందన్నారు. అనంతరం 10 గంటలకు తాళ్లగూడెం, 11.30 గంటలకు కొత్తముప్పర్రు మధ్యాహ్నం 3.30 గంటలకు జయపురం 5 గంటలకు పాతముప్పర్రు, 7 గంటలకు జయపురంలోని ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్టు తెలిపారు. పెదపాడు మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని తెలిపారు.

తమ్మిలేరు వరద ముంపునకు శాశ్వత పరిష్కారం

- రూ.80 కోట్లతో ఏటిగట్టు రిటైనింగ్ వాల్
- 6.01 కిలో మీటర్ల పొడవునా రక్షణ గోడ
- సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పనులకు శంకుస్థాపన

ఏలూరు టౌన్: నాడు : వర్షాలు, తుపానులు వస్తే దశాబ్దాలుగా తమ్మిలేరు వరదముంపుతో ఏలూరు నగర ప్రజలు తీవ్ర భయాందోళనతో జీవించేవా రు.. తీవ్రస్థాయిలో వర్షాలు వస్తే తమ్మిలేరు ఏటి గట్టు తెగిపోయి పల్లపు ప్రాంతాలు జలమయమ య్యేవి. ప్రజలు ఇంట్లోని వస్తువులు, మూటా ముళ్లు సర్దుకుని సర్కారు ఏర్పాటు చేసిన సహా యక శిబిరాలకు వెళ్లాల్సిన దుస్థితి ఉండేది. తమ్మి లేరు వరద ముంపునకు గురయ్యే కుటుంబాలన్నీ వర్షాకాలం, తుఫాను సమయాల్లో బిక్కుబిక్కుమం టూ జీవించాల్సిన దైన్యస్థితి ఉండేది.

నేడు : ఏలూరు నగరంలో తూర్పు, పడమ రగా తమ్మిలేరు చీలిపోయి ప్రవహిస్తూ ఉంటుంది. తమ్మిలేరు వరదతో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉండేవి. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని ప్రత్యేక శ్రద్ధతో తమ్మిలేరు వరద ముంపు నకు శాశ్వత పరిష్కారం చూపారు. నేడు తమ్మిలేరు ఏటిగట్టుకు రక్షణ గోడ నిర్మించడంతో ప్రజలు వర్షాలు వచ్చినా, తుఫానులు వచ్చినా భయపడ కుండా హాయిగా జీవించే పరిస్థితి నెలకొంది.

వరద ముంపునకు చెక్

ఏలూరు నగరంలో రెండు పాయలుగా విడిపోయి తీవ్ర వర్షాలు, తుపానులు వస్తే ఉధృతంగా ప్రవహిస్తూ ప్రజలను భయపెట్టే తమ్మిలేరు వరద ముంపునకు చెక్ పెట్టారు. నగరాన్ని వరద ముం పు నుంచి రక్షించేందుకు ఏటిగట్టుకు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే నాని శ్రీకారం చుట్టారు. 2020 నవంబర్ 3వ తేదీన రూ.80 కోట్లు నిధులు మంజూరు చేశారు. అదే ఏడాది నవబర్ 4వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏలూరు నగరానికి వచ్చి పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేశారు. 24 నెలల కాలంలో పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, అత్యంత వేగంగా 22 నెలల కాలం లోనే పనులను పూర్తి చేశారు ఇంజినీరింగ్ అధికా రులు. నగరంలో సుమారు 6.01 కిలోమీటర్ల మేర ఏటిగట్టుకు రక్షణ గోడ నిర్మించారు. ఇది ప్రజలకు భరోసా వచ్చింది.



ఏలూరు కొత్తబస్టాండ్ సమీపంలో తమ్మిలేరు గట్టుకు రిటైనింగ్ వాల్ (ఫైల్)



ఏలూరు శనివారపుపేట కాజ్ వే ప్రాంతంలో తమ్మిలేరు రిటైనింగ్ వాల్ (ఫైల్)

వర్షాలు వస్తే భయపడే పరిస్థితి



వర్షాకాలంలో అధిక వర్షాలు, తుఫానులు, వరదల వల్ల ఏలూరు నగరంలోని పల్లపు ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనతో జీవించేవారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక తమ్మిలేరు ఏటి గట్టుకు రివిట్‌మెంట్ నిర్మించారు. ప్రజలు నేడు సంతోషంగా, భయపడకుండా జీవిస్తున్నారు.

– రియాజ్ అలీఖాన్, ఏలూరు ముస్లిం మైనార్టీ నాయకులు

సీఎం జగన్‌తోనే భరోసా



తమ్మిలేరు వరదలతో ఏలూరు నగర ప్రజలు పడే ఇబ్బందులను ఎమ్మెల్యే ఆళ్ల నాని సీఎం జగనన్న దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన వరదముంపునకు శాశ్వత పరిష్కారం చూపుతూ ఏటిగట్టుకు రక్షణ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఈ ఏలూరు టూటౌన్, వన్‌టౌన్, రూరల్ ప్రాంతాల్లోని ప్రజలు గతంలో ఇబ్బందులు పడే పరిస్థితి నుంచి భరోసా ఏర్పడింది.

– మోటమర్రి సదానందకుమార్, ఆర్యవైశ్య ఏలూరు అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి

ప్రజలకు మేలు



ఏలూరు నగరం, రూరల్ ప్రాంతాల్లోని ప్రజలు తమ్మిలేరు వరద ముంపుతో తీవ్ర కష్టాలు పడేవారు. ముఖ్యంగా పోణంగి వైఎస్సార్ కాలనీ తదితర ప్రాంతాల్లోని ప్రజలు సహాయక శిబిరాల్లో తలదాచుకునే వారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం తమ్మిలేరు ఏటిగట్టుకు రిటైనింగ్ వాల్ నిర్మించటంతో బాధల నుంచి ఉపశమనం లభించింది.

– జిజ్జువరపు విజయనిర్మల, కార్పొరేటర్, 16వ డివిజన్ ఏలూరు

పిల్లల పట్ల బాధ్యతగా ఉండాలి

ఏలూరు (టూటౌన్): పిల్లల పట్ల బాధ్యతగా ఉం డాలని డీసీపీఓ సూర్యచక్రవేణి సూచించారు. సెలవు రోజుల్లో, కొన్ని సందర్భాల్లో స్కూళ్లకు మాని ్పించి పిల్లలను బెగ్గింగ్‌కు పంపిస్తున్నారనే ఫిర్యాదుల మేరకు శుక్రవారం ఏలూరులోని పలు ప్రాంతాల్లో డీసీపీఓ తనిఖీలు చేశారు. 12 మంది పిల్లలు బెగ్గింగ్ చేయడాన్ని గుర్తించి, వారి తల్లిదం డ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సూర్యచక్రవేణి మాట్లాడుతూ కొన్ని సామాజిక వర్గాల్లో తల్లిదండ్రులు కావాలనే తమ పిల్లలను బెగ్గింగ్‌లకు, ఇతర పనులకు పంపుతున్నారని తెలి పారు. తమతో పాటు పిల్లలను రోడ్లపైకి తీసుకొచ్చి అడుక్కోవటం వృత్తిగా అలవాటు చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి పిల్లలను రోడ్లపైకి తీసుకొచ్చే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి పిల్లల పట్ల తల్లిదం డ్రులు బాధ్యతగా మెలగాలని సూచించారు. వారిని అడుక్కునే వృత్తితో పాటు ఇతర పనులకు వినియోగిస్తేచట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో డీసీపీఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



యాచక వృత్తి చేస్తున్న పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న డీసీపీఓ సూర్యచక్రవేణి

ఆడపిల్లలు చైతన్యవంతులై ఉండాలి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఆడపిల్లలు ప్రతి విషయం లో చైతన్యవంతులై ఉండాలని ప్రముఖ మోటివే షనల్ సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు సూచిం చారు. స్థానిక సీఆర్‌ఆర్ మహిళా కళాశాలలో సెం టర్ ఫర్ హ్యూమన్ ఎక్స్‌లెన్స్, ప్రేమాలయం సం యుక్త ఆధ్వర్యంలో లెర్నింగ్ స్కిల్స్, బ్రెయిన్ మ్యాపింగ్ అనే అంశంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ చావు, పుట్టు కల మధ్యలోని ప్రయాణమే జీవితమని, జీవితంలో ఎలా ఉండాలి అనేది మన చాయిస్‌పైనే ఆధారపడి ఉంటుందని చెప్పారు. ఆడపిల్ల గెలి స్తేనే దేశం గెలుస్తుందని, చదవడం వల్ల మన ప్రవ ర్తనను మార్చుకోవచ్చని, ఇంద్రియాలను నియంత్రణలో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.శైలజ, ఆలపాటి నాగేశ్వరరావు, ఐక్యూసీ కోఆర్డి నేటర్ కె.ఝాన్సీలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థి నులు పాల్గొన్నారు.



అబ్బయ్యచౌదరి నామినేషన్‌కు తరలిన కొల్లేరు ప్రజలు

ఏలూరు రూరల్ : వైఎస్సార్ సీపీ దెందులూరు నియోజకవర్గం అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరికి కొల్లేరు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపారు. శుక్ర వారం ఆయన నామినేషన్‌కు లంక గ్రామాల నుం చి పెద్ద ఎత్తున ప్రజలు తరలివెళ్లారు. ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు పరివేక్షణలో ఉదయం 8 గంటల నుంచి లంక గ్రామాల ప్రజలు 170 ఆటోలు, 1300 బైక్‌లు, 100కు పైగా కార్లు, వ్యానుల్లో వేలాదిగా పయనమయ్యారు. గుడివాక లంక కూడలి నుంచి మాజీ ఎంపీపీ జయమంగళ రామారావు ఆధ్వర్యంలో గ్రామస్తులు బైక్‌లతో ఏలూరు ఆశ్రం ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్ ఆధ్వ ర్యంలో పైడిచింతపాడు, ప్రత్తికోళ్లలంక యువకులు 300కు పైగా బైక్‌లపై ర్యాలీ నిర్వహించారు. కోటే శ్వరదుర్గాపురం సర్పంచ్ వర్రి లక్ష్మీదుర్గ, వర్రి నారాయణరావు ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. మల్కాపురంలో ఊదరగొండి చంద్రమౌళి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు నాయకులు, ప్రజలు అబ్బయ్యచౌ దరికి భారీ గజమాల వేశారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మెండికోడు, కొక్కిరాయిలంక, పెదయాగనమిల్లి, శ్రీపర్రు, మానూరు, మహేశ్వరపురం, కలకుర్రు, మాదేపల్లి, చాటపర్రు, జాలిపూడి గ్రామాల కార్యకర్తలు అబ్బయ్యచౌదరి నామినేషన్ కార్యక్ర మంలో పాల్గొన్నారు.



మల్కాపురంలో కొఠారు అబ్బయ్యచౌదరికి స్వాగతం పలుకుతున్న నాయకులు



ర్యాలీలో పాల్గొన్న జయమంగళ రామారావు



మల్కాపురంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన సర్పంచ్ వర్రి లక్ష్మీదుర్గ

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	26	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	34	చిక్కుడు కాయలు	88
వంకాయలు (కాంతులు)	34	చామదుంపలు	44
వంకాయలు (తెలుపు)	--	ములక్కాడలు	04, 06
బెండకాయలు	24	కంద	64
పచ్చిమిర్చి	38	బీట్‌రూట్	36
కాకర కాయలు	36	కీరా దోస	36
బీరకాయలు	34	ఫ్రెంచ్‌బీన్స్	104
బీరకాయలు (పందిరి)	48	అల్లం	170
క్యాబేజీ	34	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	36-40	పాలకూర	10
దొండకాయలు	34	చుక్కకూర	10
బంగాళదుంపలు	32	తోటకూర	08
ఉల్లిపాయలు	25	గోంగూర	07
గోరుచిక్కుడు	30	పుదీనా	05
దోసకాయలు	20	బఠాణీ	--
అనబకాయ (1)	15	క్యాప్సికమ్	70
పొట్లకాయ(1)	15-20	చిలకదదుంప	30

హోం ఓటింగ్‌పై అవగాహన



హోం ఓటింగ్‌పై రాకాడ మణి

ఏలూరు (టూటౌన్): అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల కమిషన్ వివిధ రూపంలో ఏర్పాట్లు చేసిందని జిల్లా విభిన్న ప్రతి భావంతుల సంక్షేమ శాఖ అధికారిణి రాకాడ మణి పేర్కొన్నారు. స్థానిక సీనియర్ సిటిజన్ భవనంలో సీనియర్ సిటిజన్లకు హోం ఓటింగ్‌పై స్వీప్ ఆధ్వర్యం లో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆమె మాట్లాడారు. సీనియర్ సిటిజన్లలో 85 సం వత్సరాలు దాటిన వారు, దివ్యాంగులు ఓటు హక్కు ను వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ ప్రత్యేక ఏర్పాట్లు చేసిందన్నారు. ఇంటి వద్ద పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే ప్రామాణిక నిర్వహణ విధానానికి సంబంధించిన ఫారం 12డి, 13సిలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

దెందులూరు: ఏలూరు రూరల్ మండలం మాదే పల్లి గ్రామానికి చెందిన 20 మంది మాదేపల్లి వలంటీర్లు రాజీనామా చేసి పత్రాలను ఎంపీ డీఓకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని కలిసి రాజీనామా విషయాన్ని తెలియజేశారు. అధైర్యపడవద్దని, వచ్చే ప్రభుత్వం వైఎస్సా ర్‌సీపీ ప్రభుత్వమేనని గతం కంటే మెరుగ్గా సీఎం వైఎస్ జగనన్న ఉజ్వల భవిష్యత్ ఇస్తారని ఎమ్మెల్యే వలంటీర్లతో అన్నారు.

వసంతవాడ గ్రామ వలంటీర్ల రాజీనామా

పెదపాడు: మండలంలోని వసంతవాడ గ్రామ సచివాలయం పరిధిలోని వసంతవాడ, గోగుంట గ్రామాలకు చెందిన 21 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. ఇటీవల చంద్రబాబు వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోపాటు విధులకు దూరం చేయడంతో మనస్థాపానికి గురై రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి పీవీ రమ ణకు సమర్పించినట్టు వలంటీర్లు తెలిపారు.

టీడీపీని వీడి.. వైఎస్సార్ సీపీలోకి



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి వచ్చిన కార్యకర్తతో ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్ : ఏలూరు నగరానికి చెందిన అయిన పర్తి శ్యాం, బొద్దాని మౌనిక, గొట్టాపు నర్సింహ తది తరులు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరికీ శుక్రవారం ఏలూరు క్యాంపు కార్యా లయంలో ఎమ్మెల్యే ఆళ్ల నాని పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	16
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.30	25
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	36
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	19

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	15
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	23
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	20
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	17
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	20.30	4800	22
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	35
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	15
ఏలూరు -తిరుపతి	16.00	4830	34

అన్ని వర్గాల అభ్యున్నతికి జగన్ కృషి

భీమడోలు: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాటుపడ్డారని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘాల గౌరవ అధ్యక్షుడు, రాష్ట్ర వైఎస్సార్ సీపీ నేత నౌడు వెంకట రమణ అన్నారు. పోలసానిపల్లిలో శుక్రవారం సర్పంచ్ షేక్ ర హీమా బేగం హసేనా, ఎంపీటీసీ అంబటి దేవీ ప్రసాద్ ఆధ్వర్యంలో 10, 11 వార్డుల్లో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. వచ్చే ఎన్నికల్లో ఉంగుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీలో గెలిపించి జగనన్నకు తమ సంపూర్ణ మద్దతును తెలిపాలని ఆయన కోరారు. కరపత్రాలను అందించి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని కోరారు. ఈ సం దర్భంగా నౌడు వెంకట రమణ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో బీసీ లకు చట్ట సభల్లో అత్యధిక సీట్లు కేటాయించిన ఏకైక నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. అసెంబ్లీ, ఎంపీ స్థానాల్లో 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించారన్నారు. జగనన్నకు బీసీ లంతా మద్దతు పలికి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ చైతన్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పాకిన సత్యనారాయణ, వార్డు సభ్యుడు పాకిరం శ్రీనివాసరావు, అనంతమ్మ, బొద్దాని స్వామి, మాజీ ఎంపీటీసీ కోట శంకర్, నాయకులు కోట బంగారయ్య, పీపీ లక్ష్మీ నారాయణ, మంచెం నాగు, ఎం.బుజ్జమ్మ, విల్సన్, సత్యనారాయణ చౌదరి, మామిడి అప్పారావు, కనుమూరి బాపిరాజు, గోవాడ సుబ్రహ్మణ్యం, పీతల శ్రీను, కోట శ్రీనివాసరావు, భార్గవ్, కె.పెద్దిరాజు, మధు, చెరుకు నాగు, ఈతకోట చంద్రరావు, షేక్ సుభాని, మెరుగు నిర్మల, ఇందుమతి, రాధ, కోట నాగరాజు పాల్గొనారు.



క్రొవ్విడిలో ప్రచారం చేస్తున్న ఆదిలక్ష్మి, కన్నబాబు

జగనన్నకు మద్దతు తెలుపుదాం

నిడమర్రు: పేద ప్రజల సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు ఓటు ద్వారా మద్దతు తెలుపుదామని ఎమ్మెల్యే సోదరుడు, వైఎస్సార్ సీపీ మండల బాధ్యుడు పుప్పాల కన్నబాబు ఓటర్లను కోరారు. శుక్రవారం క్రొవ్విడిలో ఫ్యాను గుర్తుకు ఓటెయ్యాలని కోరుతూ ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మితో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, పార్టీ అధ్య క్షుడు ధనుకొండ బుజ్జి, సర్పంచ్ దాసే ఝాన్సీ, పార్టీ పరిశీల కుడు, మాజీ ఎంపీపీ బేతు నాని, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.